ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఆగస్టు 05, 2025 | సంపుటి - 20 | సంచిక 306 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

### హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

### అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక

హైదరాబాద్ : కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు

మిగతా 2లో



# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

### హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు

### 047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

### లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్ : లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

మిగతా 2లో



## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

### ఇందిరాభవన్‌గా నామకరణం

### ఫోన్ చేసి అభినందించిన సిఎం

### జాగృతి కవిత ఎవరో తెలియదు

### కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

2లో

## జార్ఖండ్ మాజీసిఎం శిబూసోరెన్ కన్నుమూత

### ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్

### సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ



2

రాంచి : ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

### 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

### తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



హైదరాబాద్ : కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు.

2లో

## కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

### కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

### పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



గజ్వేల్ : కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

### రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక

### ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల

మిగతా 2లో

## రాష్ట్రపతితో ప్రధాని, అమిత్‌షాలు వేర్వేరుగా భేటీ

### కాశ్మీర్‌కు రాష్ట్రపతి హోదాపై ఊహాగానాలు

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించ నున్నారనే ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు. అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు- కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారం నాడు ఎన్డీయే ఎంపీలతో

2లో

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

### ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం

### లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం

న్యూఢిల్లీ : కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్

2లో



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

### ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

### కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

**ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు.**

హైదరాబాద్ : కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నా మని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపర్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు

2లో




## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

### అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

### లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

### అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివ రాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందు పరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు.

2లో

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

### తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు

### రాజకీయాలకు తావు లేకుండా విచారణ

### జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్‌ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది. హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ- మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీ కరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్బంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై



అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరెన్ కన్నుమూత

మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

## కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు.అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## రాష్ట్రపతితో ప్రధాని, అమిత్‌షాలు వేర్వేరుగా భేటీ

కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్సిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఢిల్లీలో వరుస సమావేశాల నేపథ్యంలో ఆగస్టు 5న కీలక ప్రకటన వెలువడే అవకాశాలపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. దీనిపై రిటైర్డ్ ఆర్మీ అధికారి, రచయిత కన్వల్ జీత్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి కోసం ఎన్నో విలువైన ప్రాణాలను కోల్పోయామని, ఆ కారణంగా ఎలాంటి తొందరపాటు- నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. శాంతి పునరుద్ధరణ పక్రియ కొనసాగుతున్నందున్న పరిస్థితి మొత్తం సానుకూలమయ్యేంత వరకూ వేచిచూడాలని, హడావిడి నిర్ణయం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారనే బలమైన ఊహాగానాలు వస్తున్న విషయం నిజమేనని విశ్లేషకులు అన్నారు. అయితే మరో విచిత్రమైన వాదన కూడా వినిపిస్తోందని, కశ్మీర్, జమ్మూను వేరు చేసి రెండు వేర్వేరు రాష్ట్రాలుగా గుర్తిస్తారనే ప్రచారం ఒకటి ఉందని, అదే జరిగితే ఇంతకంటే వినాశకర పరిణామం మరొకటి ఉండదని వ్యాఖ్యానించారు.

# బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్‌దే తుది నిర్ణయం

### కాళేశ్వరం నివేదేకపై
### అధికారుల కమిటీ అధ్యయనం



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ- నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు- ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ- వెల్లడించింది.

## బెట్టింగ్ యాప్లకు దూరంగా ఉండాల్సిన భాద్యత యువతపై ఉంది

### సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి



ఇల్లంతకుట, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జవారిపేటలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఆదేశాల మేరకు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఐ మొగిలి హాజరై మాట్లాడుతూ..... అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగ్ గేమింగ్ యాప్లలో పెట్టి ఉన్న డబ్బులన్నీ పోగొట్టుకొని యువత జీవితాలను నాశనం చేసుకుని చివరకు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చాలా వింటున్నామని,డబ్బులు నష్టపోతున్న యాప్ లకు దూరంగా ఉండాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలను ఆన్లైన్ బెట్టింగ్ గేమ్లు ఆడకుండా చూడాలని సూచిస్తూ గ్రామంలో ఆన్లైన్ బెట్టింగ్ గేమింగ్ లు ఎక్కువ గా ఆడుతున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ బంగారు భవిష్యత్తు ఉండే విధంగా కార్యచరణ రూపొందించుకుని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువతకు సిఐ మొగిలి సూచించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిల్లి ధర్నాకు తరలిన నియోజకవర్గ బిసి నేతలు



మానకొండూర్, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్): స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.కరీంనగర్ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మానకొండూర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు కానిగంటి మల్లికార్జున్,గన్నేరువరం మండల గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి, తిమ్మాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తమ్మనవేణి రాములు యాదవ్,వాసాల తిరుపతి సోమవారం రాష్ట్రంలోని వివిధ వివిధ జిల్లాల బిసి నాయకులతో కలిసి హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్లో ప్రత్యేక రైలులో ధర్నాలో పాల్గొనేందుకు డిల్లీ తరలి వెళ్ళారు.

## శ్రీకృష్ణుడే తొలి మధ్యావర్తిత్వ రాయబారి

### యూపి కేసులో సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్4 : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీకృష్ణుడే మొదటి రాయబారి అని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలంటూ ఇరు పక్షాలకు సూచించింది. ఇందుకోసం ఓ కమిటీని ప్రతిపాదించింది. ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. దీనిని సవాల్ చేస్తూ కొందరు వ్యక్తులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. ఆర్డినెన్స్‌ను ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని రాజ్యాంగ బద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది.

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

### బిజెపి తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

యాదాద్రి భువనగిరి,ఆగస్ట్4 : రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందన్నారు.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

### మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4 : నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు - ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

అమరావతి,ఆగస్ట్4 : ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

## ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### అటవీ అధికారులు ఆమోదించేలా కేబినేట్ నిర్ణయం
### సీతక్క పట్టుదలతో పలు పనులకు అటవీశాఖ ఆమోదం

హైదరాబాద్,ఆగస్ట్4 : తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది. జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు- చెప్పుకొచ్చారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటు-పడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

## మద్యం మత్తులో ఆర్మీ అధికారి డ్రైవింగ్

### ర్యాష్ డ్రైవింగ్‌తో 30మందికి గాయాలు

నాగ్‌పూర్,ఆగస్ట్4 : మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్మీ అధికారి మద్యం మత్తులో కారు నడిపి 30 మందిని ఢీకొట్టాడు. హర్ష్‌పాల్ మహదేవ్ అనే ఆర్మీ అధికారి ఆదివారం రాత్రి 8.30 గంటలకు నాగర్ధాన్‌లోని దుర్గా చౌక్ నుంచి హమ్లాపురికి కారు బయలుదేరాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతని డ్రైవింగ్‌లో కారు నియంత్రణ కోల్పోయి 30 మంది పాదచారులను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడి.. పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. స్థానికులు హర్ష్‌పాల్‌ను కారులో నుంచి బయటకు తీసి నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాధితుల బంధువులతో కలిసి చితకబాదారు. తీవ్రంగా దాడి చేయడంతో ఆర్మీ అధికారి ముఖంపై తీవ్ర గాయలయ్యాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని.. హర్ష్‌పాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటనలో గాయపడిన వారికి కూడా వైద్యం అందిస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. ఆస్సాంలోని సైన్యంలో సదరు వ్యక్తి పని చేస్తున్నట్లు- నాలుగు రోజుల సెలవుల్లో భాగంగా మహారాష్ట్రలోని స్వగ్రామం వచ్చినట్లు- పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మరోమారు ఎర్రవల్లిలో చండీయాగం

### పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం

గజ్వేల్,ఆగస్ట్4 : ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం రేపటి నుంచి ప్రారంభం కానుందని ప్రచారం సాగుతోంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. యాగం కోసం సోబవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు- కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు- కొనసాగనుంది. మంగళవారం నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుందని అంటున్నారు. ఒకవైపు యాగం ఏర్పాట్లు- జరుగుతుండగానే, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు సమాచారం. యాగంతో పాటు రాజకీయపరమైన కీలక చర్చలు కూడా ఫామ్‌హౌస్‌లో కొనసాగాయిన, ప్రధానంగా కాళేశ్వరంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది.

## స్కూటీని ఢీకొన్న లారీ

### ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

పార్వతీపురం,ఆగస్ట్4 : ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్,ఆగస్ట్4 : భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

### పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక
### మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

హైదరాబాద్,ఆగస్ట్4 : సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు- ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

### రూ.7.08లక్షల కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

న్యూఢిల్లీ,ఆగస్ట్4 : 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు- ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది.

# సంపాదకీయం

## చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు-న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం - కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

# గిరిజన హక్కుల కోసం పోరాడిననేత



### జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత

### ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు

రాంచి : శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ::) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు- కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సోరెన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు. 1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెంఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ- చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2-11 2005, ఆగస్టు 27 (2008) - జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) - మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ-1 హయాంలో 2004-2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝూ కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝూ నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్‌ను నిర్దోషిగా తేల్చింది. జూన్ 2007లో సోరెన్‌ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటికీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్‌సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.

## రఘురామపై కానిస్టేబుల్ కేసు

### ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా

న్యూఢిల్లీ,ఆగస్ట్4 : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్దంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు- ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

### ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్


తిరుమల,ఆగస్ట్4 : టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు



సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## వర్తమానమే ఆదరణీయం

'ఓ అర్జునా! ప్రాణులన్నీ పుట్టుకకు ముందు అవ్యక్యాలు (ఇంద్రియ గోచరములు కానివి).. మరణానంతరం కూడా అవ్యక్తాలే. జనన మరణాల మధ్యకాలంలో మాత్రమే అవి ప్రకటితం అవుతున్నాయి. అలాంటి స్థితిలో వాటికోసం పరితపించడం నిష్ప్రయోజనం'.. అంటున్నాడు కృష్ణపరమాత్మ. వ్యక్తుల మధ్య బాంధవ్యాలు సహా ప్రతిదీ ఈ సృష్టిలో క్షణికమైనదే. ఎంత గొప్ప అనుబంధమైనా మరణంతో చెల్లిపోతుంది. కాబట్టి క్షణికమైన భౌతిక జీవనంపై ఉదాసీన భావనను కలిగి శాశ్వతమైన ఆత్మోన్నతికై పరిశ్రమించడం ఉత్తమమని పరమాత్మ చెబుతున్నాడు. భౌతిక జీవనానికి ప్రాధాన్యం ఇవ్వడం ప్రేయస్సుగానూ, ఆధ్యాత్మిక జీవితానికి ప్రాధాన్యం ఇవ్వడం శ్రేయస్సుగానూ చెబుతారు. ప్రేయస్సు బంధనాలకు కారణమవుతుంది. ఆత్మోద్ధరణ కోసం ఉద్యమిస్తే బంధనాలు విడిపోతాయి. శ్రేయస్సు సమకూరుతుంది. అలాగని ఏ ఒక్కటీ జీవితానికి సమగ్రతను చేకూర్చదు. రెండిటినీ సమన్వయం చేసుకోవడం ఉత్తమ జీవన విధానం. చైతన్యశీలత నిరంతర ప్రస్థానానికి ప్రతీక. చైతన్య శీలి అయిన వ్యక్తి ఊపిరులు ఉన్నంత వరకు ఏదైనా సాధించాలనే తపనతో జీవించాలి. ప్రతీ జీవి పుడుతుంది, మరణిస్తుంది. ప్రాకృతిక నియమం ప్రకారం ఆకృతి తీసుకున్న ప్రతిదీ ఆకారాన్ని కోల్పోవాల్సిందే! వ్యక్తి ప్రస్థానం 'అవ్యక్తం నుంచి అవ్యక్తం'లోకి చేరుకోవడమే. అవ్యక్తమైన అపరిమితత్వం నుంచి అపరిమితత్వానికి సాగే ప్రయాణంలో కర్మానుభవాన్ని పొందడం కోసం పరిమితులతో కూడిన వ్యక్తంగా అవతరించడం పుట్టుక. కాగా, భౌతిక జీవన పరిమితులను అధిగమించి అపరిమితత్వంలో లయం కావడం మరణం. గమ్యం గమనం నిర్ణయమయ్యాక జరిగేది పుట్టుక. గమ్యం చేరాక కలిగేది మరణం. మరణానికి పుట్టుకకు మధ్య వ్యాప్తి చెందిన జీవచైతన్యం తన లక్ష్యం కోసం పరితపిస్తుంది. మరణం గురించిన అవగాహనను పొందడమే మరణాన్ని జయించడం. ఏ కార్య సాధన అయినా మూడు ముఖ్యమైన మార్గాల గుండా ప్రయాణిస్తుంది.



ఆధ్యాత్మికం

## రిటైర్డ్ కార్మికునికి మంత్రి శ్రీధర్ బాబు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి రామగుండం ఓ సీపీ. 1 కార్మికుడు, ఐఎన్టియూసి ప్రాజెక్టు కార్యదర్శి గునుగంటి వెంకటస్వామిని రాష్ట్ర ఐటీ మంత్రి డీ.శ్రీధర్ బాబు ఆదివారం ఆత్మీయంగా సన్మానించారు. కమాన్ పూర్ లో జరిగిన అభినందన సభలో మంత్రి శ్రీధర్ బాబు, వెంకటస్వామి దంపతులను వేదికపైకి ఆహ్వానించి, శాలువాకప్పి, ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి కె.రవీందర్ రెడ్డి, కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథుని దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్పల్లి ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్):** మూసాపేట్ జనతానగర్‌లో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నిర్మించిన కాశీ విశ్వనాథ అన్నపూర్ణ సమేత రేణుకాచార్య దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి, దేవాలయ నిర్మాణంలో సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట్ జనతానగర్ పరిసర ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా దేవాలయం నిర్మాణం చేపట్టారని, ఆలయ నిర్మాణంలో కమిటీ సభ్యులు అహర్నిశలు కృషి చేసి దేవాలయ నిర్మాణం పూర్తి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, నర్సింహా, ఆలయ కమిటీ సభ్యులు మారుతి, సంతోష్, కాశీనాథ్, సిద్దు, శివ, సంజయ్ కిరణ్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణ, అర్జున్, అక్బర్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 6న నిర్వహించే బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు. సీఐ గణేష్ మాట్లాడుతూ బుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ కాంగ్రెస్ నాయకులు దొంగరీ శంకర్. బిజ్జాల అనిల్. మనోహర్. కుశాల్ అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**మానకొండూర్, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలోని మేదరి(మహేంద్ర) సంఘ భవనంలో సంఘ జిల్లా,మండల ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఏకుల శ్రీనివాస్ తండ్రి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా కొంటు సంపత్, కోశాధికారిగా శనిగరపు మల్లేశం, ప్రచార కార్యదర్శిగా ఏకుల హరికృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొంటు లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులుగా ఏకుల వెంకటేష్,మొలుగూరి కొంరయ్య,రాపాల హనుమండ్లు,మొలుగూరి వేణు,ఏకుల లత,ఏకుల శ్యామల ఎన్నికైనట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపి రెడ్డి లచ్చయ్య,జిల్లా అధ్యక్షులు మదిరే రవీందర్ మాట్లాడుతూ......రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచి సంఘ బలోపేతానికి సభ్యులందరూ పాటుపడాలని, స్థానికంగా భేదాభిప్రాయాలు రాకుండా అందరూ కలిసి మెలిసి జిల్లాలోని సంఘాల్లో మానకొండూర్ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆశిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ మొలుమూరి రమేష్,మండల కన్వీనర్ ఏకుల నర్సింగ్, మండల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అసలైన కార్యకర్తలకు బిజెపిలోనే నిజమైన గుర్తింపు

- నల్లా చేరిక బిజెపికి అదనపు బలం
- రాష్ట్ర అధ్యక్షుడి సభను విజయవంతం చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీయేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లా మనోహర్ రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎంబి గార్డెనులో జరిగే చేరికల కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడితో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొంటారని వివరించారు. దాదాపు రెండువేల మందితో ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నల్లా మనోహరరెడ్డి చేరిక బిజెపికి అదనపు బలం అవుతుందని, అసలైన కార్యకర్తలకు గుర్తింపు బిజెపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాలో ఊహించని విధంగా బిజెపి ఎదుగుతోందని ఇదే పరిస్తితి కొనసాగితే మునిసిపల్, జడ్పిటీసీ, ఎంపిటీసీ, సర్పంచులను అత్యధిక స్థానాల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, జంగ చక్రధరరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్ష సమ్మయ్య, అక్కెపల్లి క్రాంతి, మౌటం నర్సింగం, మంథెన క్రిష్ణ, కొమల్ల మహేష్, అమరగాని ప్రదీప్, తూడి రవీందర్, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్, శివంగారి సతీష్, మేరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్పల్లి ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్):** వర్షాకాలం నేపథ్యంలో వరదనీరు రోడ్ల పై నిల్వకుండా సాఫీగా వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి, మాన్సూన్ సిబ్బందికి సమాచారం అందించి వెంటనే వరదనీటిని క్లియర్ చేసి ట్రాఫిక్ నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాన రహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతో ఎటువంటి ఇబ్బందులు కలిగిన (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్యలు ఎదురైనా, వెంటనే సంబంధిత అధికారులకు గాని, తమకు గాని, తమ కార్యాలయంలో గాని సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జి హెచ్ ఎం సి అధికారులు,




మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలిపారు.

## నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్పల్లి ఆగస్టు 4 (ది క్రైమ్ న్యూస్):** మౌలిక సదుపాయాల కల్పనకు రాజీలేని కృషి చేస్తున్నట్లు కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ మొగులమ్మ కాలనీ లో ముప్పై ఆరు లక్షల యాభై వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. అదేవిధంగా కాలనీలో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, గ్యాస్, సన్న బియ్యం వంటి పథకాలతో ప్రజలు ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు. అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సి. హెచ్. భాస్కర్, జాన్, శ్యాముల్, మహేష్, బషీర్, విక్రమ్, ఆయుబ్, నరేష్, రఫీ, పాషా.మియా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాపక్షం పాత్ర కీలకం

### - ప్రజాపక్షం దినపత్రిక కార్యాలయాన్ని ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాపక్షం దినపత్రిక కీలకపాత్ర పోషిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమీపంలో ప్రజాపక్షం దినపత్రిక నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికలది కీలక పాత్ర అని, ప్రజా పక్షం దినపత్రిక జిల్లా కార్యాలయం జిల్లా కేంద్రంలో ప్రారంభించడం సంతోషదాయకమని, జిల్లా కార్యాలయం ప్రారంభించిన స్టాఫ్ రిపోర్టర్ ఎండీ గౌస్ పాషా కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావేద్ మాట్లాడుతూ తమ వార్తల ద్వారా ప్రజలను చైతన్య పరచడమే కాకుండా వాటి సమస్యల పరిష్కారానికి ప్రజాపక్షం దినపత్రిక ముందు వరుసలో ఉంటుందని ఈ సందర్భంగా ప్రజాపక్షం దినపత్రిక యాజమాన్యానికి, జిల్లా కార్యదర్శి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, కోశాధికారి బెజ్జంకి నరేష్, చిరంజీవి, శ్రీనివాస్, వినోద్, మాజీద్, జంగ సంపత్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం చేయాలి

### - ప్రజావాణిలో దళిత ప్రజా సంఘాల నాయకుల వినతి



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం చేయాలని సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు దళిత ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం కూచ్ రాజ్ పల్లి గ్రామా నిరుపేద దళిత కుటుంబానికి చెందిన నక్క శేఖర్,నక్క వివేక్ తండ్రి: అశాలు అను మాకు మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 53/అ1/1/1లో ఒక ఎకరం విస్తీర్ణం భూమి మా నాన్న నక్క పోచం తండ్రి ఆశాలు పేరిట పట్టాదారు పాసు పుస్తకం భూమి యజమాని హక్కు పత్రం పొంది ఉన్నప్పటికీని గత కొన్ని సంవత్సరాలుగా బట్టుపల్లి గ్రామానికి చెందిన అప్పాల అశోక్ తండ్రి: శేరాలు అను యాదవ కులానికి చెందినవారు మా యొక్క ఎకరం భూమిని సాగు చేసుకుంటూన్నారు సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని హద్దులు వేసి మా ఎకరం భూమి మాకు ఇచ్చినప్పటికిని మీకు భూమి ఎక్కడిది అంటూ దళితులు మీరు మాదిగ జాతికి చెందినవారు అని బూతులు తిడుతూ కొడవళ్లు గోడ్డలతో మా భూమి దగ్గరికి వెళితే మమ్మల్ని చంపుతానని బెదిరింపులకు గురి చేస్తున్నారు. అధికారులు సర్వే చేసి మాభూమి మాకు ఇప్పించినప్పటికీ కూడా ఆ భూమిలోకి రాకుండా మమ్మల్ని చంపుతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి అప్పల అశోక్ వారి కుటుంబం పైన చట్టరిత్య చర్యలు తీసుకొని మా ఎకరం భూమి మాకు ఇప్పించి నిరుపేద దళిత జాతికి చెందిన మాకు మరియు మా కుటుంబానికి న్యాయం చేస్తారని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత ప్రజా సంఘాల నాయకులు మంథని లక్మన్, బూడిద గణేష్, సీపెల్లి రవీందర్, ఆర్ల సందీప్,గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, జిల్లాల ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు ప్రయాణించడం అభినందనీయం

## ◆ హైదరాబాద్ వరహాలు అడ్వాన్స్డ్ స్టూడియో ఏర్పాటు: ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి ఆగష్టు 04(క్రైమ్ న్యూస్):** ఒకటవ తరగతి నుండి బీటెక్ వరకు కలిసి చదువుకున్న నలుగురు యువకులు స్వయం ఉపాధి వెతుక్కుంటూ తమ భవిష్యత్తు కోసం సోమవారం అడుగులు వేశారు. బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం కొంతకాలం ఎదురు చూశారు. ఉద్యోగాలు అందకపోవడంతో స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో మ్యాడ్ ఫోటోగ్రఫీ "ఇట్స్ ఎ న్యూ బిగినింగ్ స్టూడియో " ను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శేషాద్రిని రెడ్డి స్టూడియో ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉండే అడ్వాన్స్డ్ ఫోటోగ్రఫీ పరికరాలతో వేములవాడలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న పాడ్కాస్ట్, ఇంటర్వ్యూస్, కూడా ఈ స్టూడియో లో నిర్వహించేందుకు వీలు కల్పించడం వల్ల సృజనాత్మకత ఉన్న యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలకు ఎక్కడికో వెళ్లకుండా వేములవాడ పట్టణంలోనే అన్ని హంగులతో స్టూడియో అందుబాటులోకి తీసుకు వచ్చారని నిర్వాహకులను ఏ ఎస్ పి శేషాద్రిని



రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్లాస్ మేట్స్ అయిన ఇఖ్బార్ పాషా, అరవింద్, నితిన్, సునీల్ తోపాటు తాహెర్ పాషా, నగుబోతు రవి, కుమ్మరి శంకర్, నారాయణ రెడ్డి, ఆనంద రెడ్డి, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ... తదితరులు ఉన్నారు.

# లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## ◆ అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత విధ్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) ఆధ్వర్యంలో కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ స్కూల్ పాఠశాల నిర్మాణ పనులు పూర్తికాకుండానే విద్యాబోధన నిర్వహిస్తున్నారని, దీనివల్ల అక్కడ చదివే విద్యార్థులకు ఈ వర్షాకాల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అంతేకాకుండా ఎడతెగని వర్షాలు పడితే ఇప్పుడే నిర్మిస్తున్నటువంటి భవన తరగతి గదులు కూలిపోయే అవకాశం ఉందని దాంతో విద్యార్థులు సతమతమయ్యే పరిస్థితులు ఉంటాయన్నారు. ఈ పాఠశాల లో నిబంధనలకు విరుద్ధంగా రెండున్నర సంవత్సరాల పిల్లలను అడ్మిషన్ చేసుకుంటున్నారు. కనీసం పిల్లలను చూసుకోవడం కోసం కేర్ టేకర్స్ ను కూడా నియమించకుండ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. కావున ఈ లిటిల్ మోడల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల మీ దృష్టికి తీసుకురావడం జరిగిందని, కావున వెంటనే ఈ పాఠశాల పై విచారణ జరిపి పాఠశాల యాజమాన్యంపై మరియు విద్యాశాఖ



అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పర్వీన్ తన భర్త కుద్బోద్దీన్ కు ఇటీవలే ప్రమాదం జరిగి కాలు తీసివేయడం జరిగిందని, తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉందని , సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల (మహిళలు) లో వాచ్మెన్ ఖాళీగా ఉందని అట్టే అవుట్సోర్సింగ్ నౌకరి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పోచమ్మ కాలనీ కు చెందిన జి.రమేష్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డి. డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నంది మేడారం గోపాల్ రావు పేట గ్రామాలకు చెందిన రైతులు గోలివాడ నుండి



గోపాలరావు పేట వరకు ఉన్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుని సభను విజయవంతం చేయాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మంగళవారం పెద్దపల్లి పర్యటన సందర్భంగా సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ లు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలుకుతూ మంగళవారం ఉదయం. 10.00 గంటలకు ఎం బీ గార్డెన్లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశనికి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి బూత్ నుండి ప్రతి వార్డు నుండి భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలార పర్వతాలు, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, వొళ్లే తిరుపతి, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, మధు, కుక్క వంశీ, షిండే శివ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద రోజుల కార్యాచరణలో బాగంగా చెత్తను ఇంటి వద్దనే రీ సైక్లింగ్ పై అవగాహన

**- నగరపాలక డిప్యూటీ కమీషనర్ వెంకటస్వామి**





**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఇంటి వద్దనే రీ సైకిలింగ్ చేసి డంప్ యార్డ్ కు వెళ్ళే చెత్త తగ్గించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు . గౌతమి నగర్ లోని డి ఆర్ సి సి సెంటర్ , కంపోస్ట్ యార్డ్, మల్కాపూర్ శివారులోని డంపింగ్ యార్డ్ లను ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి తడి చెత్త కంపోస్టింగ్ చేయడం వల్ల బయటకు వెళ్ళే చెత్త తగ్గుతుందని అన్నారు. డి ఆర్ సి సి సెంటర్ లో పొడి చెత్త రీ సైకిలింగ్ చేయడానికి వెళ్ళడం వలన డంపింగ్ యార్డ్ కు కొద్ది చెత్త మాత్రమే చేరుతుందని అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రెవెన్యూ విభాగం ఆద్వర్యంలో ఆస్తి పన్ను మధింపు చేయడం , పునః పరిశీలించడం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఆర్ ఓ ఆంజనేయులు, ఆర్ ఐ లు శంకర్ రావు, ఖాజా, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు, ఆర్ పి లు, స్వశక్తి మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నాం

**- పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**





**కూకట్పల్లి ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన జీవన ప్రమాణాల కోసం అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్కిల్-24 పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. వివేకానందనగర్ కాలనీ లోని పలు వీధుల్లో చేపట్టనున్న రోడ్డుల నిర్మాణానికి 65.40 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నారు.. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిలుగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పాటు వివేకానందనగర్ కాలనీ అధ్యక్షుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు (బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు) కలిసి శిలాఫలకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా, వివేకానంద నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఆదర్శలో మిగిలిన సీట్ల భర్తీకి ఆహ్వానం



**మానకొండూర్, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6తరగతి-36, 7 తరగతి- 12, 8 తరగతిలో-5, 9వతరగతి- 7,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ- 08, సీ.ఈ.సి-15, ఎం.ఈ.సి- 40 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపి ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, సంభందిత దృవపత్రాలతో పాఠశాల పనిదినాల్లో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పాఠశాలలో విశాల క్రీడా మైదానం, అనుభవం కలిగిన అధ్యాపకులచే డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యా బోధనతో పాటు అన్ని రకాల సౌకర్యాలున్నాయని ప్రిన్సిపాల్ పద్మశ్రీ ప్రకటనలో తెలిపారు.

# నల్లగొండలో ప్రారంభమైన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం




**తిమ్మాపూర్, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలోని మహిళలకు నెలరోజులపాటు ఉచిత కుట్టు శిక్షణను ఏర్పాటు చేస్తున్న క్రమంలో మొదటి బ్యాచ్ అలుగునూరు, రెండవ బ్యాచ్ నుస్తులాపూరులో పూరై నల్లగొండలో మూడవ బ్యాచ్ ను ప్రారంభించామని, శిక్షణానంతరం నాణ్యమైన కుట్టు మిషన్లను సబ్సిడీపై అందజేస్తున్నట్లు సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ సుజాత తెలిపారు. కార్యక్రమంలో మండల వాలంటరీ శిక్షకురాలు కాత రజిత, మహిళా సంఘాల సి.ఏ మార్క కవిత, మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్



**మానకొండూర్, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ వైద్యులు రవీంద్ర నాయక్ సోమవారం సందర్శించారు. అన్ని గదులనూ పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచిస్తూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామాలలో ఫ్రైడే, డ్రై డే అయ్యే విధంగా చూడాలన్నారు. ఉద్యోగులు విధులలో సమయపాలన పాటిస్తూ మానకొండూర్ ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సిబ్బందిని డైరెక్టర్ రవీంద్ర నాయక్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వైద్యులు వెంకటరమణ,ఉప అధికారి వైద్యులు రాజగోపాల్, మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాం అధికారి సన జవేరియా,ఎన్.హెచ్.ఎమ్ డిపిఓ స్వామి,మండల వైద్యాధికారి వైద్యులు సల్మాన్, ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ.బదావత్ రాజు నాయక్, సూపర్వైజర్లు జుబీర్, స్నేహలత,సరోజ, ల్యాబ్ టెక్నీషియన్ మునీందర్, ఎంఎన్ఎంలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైనాల రాజు ను, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సోమవారం ఆత్మీయంగా సన్మానించారు. ఉదయం మార్కెట్ యార్డులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండెటి రాజేష్, నాయకులు దేవనపల్లి చక్రపాణి, పరకాల ప్రశాంత్ కుమార్, సంపత్, ఛైర్మెన్ రాజుకు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### - మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



**రామగిరి, ఆగస్టు 04(ది క్రైమ్ న్యూస్):-** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం శ్రీరామకాలనీలో శ్రీ మంజునాథ పూజ స్టోర్ ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె తెలిపారు. పూజా సామాగ్రిని మరెక్కడ లేనివిధంగా ర్యాక్స్ సిస్టం ద్వారా ఏర్పాటు చేయడం చాలా బాగుందని ఆమె పేర్కొన్నారు. మంజునాథ పూజ స్టోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**రామగిరి, ఆగస్టు 04(ది క్రైమ్ న్యూస్):-** 2025-2026 వ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీపీ, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు బాలుర నుండి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథని, ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం (06/08/2015) నాడు మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటల నుండి ఎంపీసీ విభాగంలో, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. 2025 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ వచ్చేటువంటి విద్యార్థులు తప్పనిసరిగా తమ యొక్క ఒరిజినల్ విద్యార్హత పత్రాలు ( టిసి, మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు) వెంట తీసుకురావాలని ఆయన సూచించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్



**ముత్తారం.ఆగష్టు.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో ఎస్ఐ గోపతి నరేష్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి నరేష్ ప్రజలతో మాట్లాడుతూ అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందాలని డయల్ 100 కు కాల్ చేయాలని దగ్గరలో ఉన్న సిబ్బంది నిమిషాల వ్యవధి లోని వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని,సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించాలని అన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత గంజాయి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది అశోక్,రాజ్‌కుమార్, సుమంత్‌రెడ్డి,గోపాల్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు



**ముత్తారం.ఆగష్టు.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రానికి చెందిన రౌతు రేష్మిత గుండెకు సంబంధించిన సమస్యతో ఇటీవలే మరణించింది.ఈ సందర్భంగా ముత్తారం మండలానికి చెందిన ఉపాధ్యాయులందరూ కలసి రౌతు రేష్మిత కుటుంబానికి 26000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆర్థిక సహాయం అందించిన వారందరికి రేష్మిత తండ్రి రౌతు రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఇల్లందకుంట ఆగస్టు 4 (ది క్రైమ్ న్యూస్):** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పీసీ) నాయకులు కోరారు. సోమవారం ఇల్లందకుంట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి నాయకులు ఇల్లందకుంట మండల డిటిఎఫ్ అధ్యక్షులు సార్ల సంపత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో ఆగస్టు 5న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను, జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని కోరినారు. ఇల్లందకుంట మండల డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు మాట్లాడుతూ 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయు లందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్సు రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, మోడల్ స్కూల్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, మోడల్ స్కూల్, గురుకుల, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు సార్ల సంపత్ ,ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు, జిల్లా కౌన్సిలర్ సమ్మిరెడ్డి, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్, ఉపాధ్యాయులు శంకర్, సత్యం, సురేష్, అన్నపూర్ణ, రాధికా రాణి,ఐలయ్య, లక్ష్మణాచారి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# “ఇఫ్టు” ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికుల నిరసన

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఐఎఫ్టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు సోమవారం సింగరేణి రామగుండం రెండవ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.”ఇఫ్టు” నాయకత్వంలో కాంటాక్ట్ కార్మికులు సాయంత్రం ఏరియా జిఎం కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నిరసన ప్రదర్శించారు. అనంతరం కార్యాలయంలోని డీజీఎ పర్సనల్ అధికారి పి. ఆనంద్ రావ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ..సింగరేణి వ్యాప్తంగా నర్సరీలో పనులు చేస్తున్న నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు, సింగరేణి యాజమాన్యం తక్షణమే సర్కులర్ ప్రకారంగా కనీస వేతనాలను బ్యాంకుల ద్వారా చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని, సీఎం పీఎఫ్, బోనస్, హాస్పటల్ బుక్కులు పంపిణీ చేయాలని కోరారు. ఫిబ్రవరి మాసంలో జారీచేసిన సర్కులర్ ప్రకారం, మార్చి ఒకటి నుండి అమలు చేయాలని యాజమాన్యం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా పోరాడి సాధించుకున్న హక్కులు నీరుగారి పోతున్నాయని విచారం చెందారు. సింగరేణి యాజమాన్యం హరిత హారానికి ప్రాధాన్యతను ఇస్తున్నప్పటికీ, నర్సరీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల మందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. సింగరేణి సంస్థను రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థాయికి చేర్చడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న నర్సరీ కార్మికులను సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఏరియా యాజమాన్యం సానుకూలంగా స్పందించి నర్సరీ ల్లో పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు, సిఎం పిఎఫ్, బోనస్, హాస్పటల్ బుక్కు ల పంపిణీ చెయ్యాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మిక సంఘం నాయకులు బుచ్చమ్మ, వనమాల, కే.మణమ్మ, బి.గీత, సుజాత, రమ, ఆర్.లక్ష్మి, బి.మల్లేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.






# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం హలో బీసీ చలో ఢిల్లీ..

## • దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు

**ఇల్లందకుంట ఆగస్టు 4 (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ నుండి ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు ఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని ని లదియాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్, మాజీ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎంపీపి శ్రీకాంత్, సీనియర్ నాయకులు శివ, సాహెబ్ హుస్సేన్, అప్సర్, కమలాపూర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# శంకరపట్నం ఎంఈఓపై కలెక్టర్‌కు పి.డి.ఎస్.యూ ఫిర్యాదు



**శంకరపట్నం, ఆగస్టు 4,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల ఎంఈఓపై చర్యలు తీసుకుని విధుల నుండి తొలగించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ.... గత నాలుగు సంవత్సరాల నుండి ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలు ఆన్లైన్ చేయని ఆల్ఫ్రెడ్ నోబెల్ పాఠశాల గుర్తింపును రద్దు చేసి ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శంకరపట్నం ఎంఈఓను విధులు నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నగర నాయకులు జింక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అరుదైన స్వయంభూ వరాహ స్వామి క్షేత్రం

### కమాన్‌పూర్ ఆదివరాహ ఆలయంలో ఉత్సవాలకు భక్తుల తరలింపు







**మంథని, (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఆది వరాహ స్వామి క్షేత్రం ఒక అరుదైన, విశిష్టమైన ఆధ్యాత్మిక పుణ్యస్థలం. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో మూడవ అవతారమైన వరాహావతారం గుర్తుచేసే ఈ క్షేత్రంలోని స్వామి విగ్రహం ఆలయం లేకుండా ఓ బండరాయిపై స్వయంభువుగా వెలిసినది. ఈ విగ్రహం కాలక్రమంలో పెరుగుతూనే ఉందని భక్తుల నమ్మకం. అలాగే స్వామి నడిచిన పాదాల ముద్రలు సమీపంలోని మరో శిలపై కనిపిస్తుండటం, విగ్రహంపై సహజంగా వెంట్రుకలు గుర్తించబడటం వల్ల ఇది ప్రత్యక్ష దైవంగా భావించబడుతోంది. ఈ ప్రాంతం స్థలపురాణం ప్రకారం, సుమారు 600 సంవత్సరాల క్రితం ఓ మహర్షికి స్వామి కలలో దర్శనమివ్వగా, అక్కడే స్వయంగా వెలసినట్లు చెబుతారు. తిరుమల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి వరాహక్షేత్రం ఇదే ఒకటిగా భక్తులు విశ్వసిస్తున్నారు. ఆగస్టు 5 నుంచి 7 వరకు స్వామివారి జయంత్యుత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 5వ తేదీన వరాహయజ్ఞంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 6న తిరుకల్యాణ మహోత్సవం, 7న లక్షపుష్పార్చన, 108 కలశాలతో అభిషేకం జరగనున్నాయి. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. కమాన్‌పూర్ చేరుకోవడం సులభం. కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి నుంచీ ఆటోలు, బస్సులు అందుబాటులో ఉన్నాయి. పెద్దపల్లి రైల్వే స్టేషన్ దగ్గరగా ఉండటంతో రైలు మార్గం ద్వారా కూడా భక్తులు సులభంగా ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించవచ్చు.

# సమిష్టి కృషితోనే రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించాం

◆ మహా ముత్తారం, పలిమెల మండలాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం ◆ మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవం: కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జూలై - 4:(ది క్రైమ్ న్యూస్):** సమిష్టి కృషితోనే రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించామని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంపూర్ణతా అవార్డు సాధించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను శాలువా, మెమెంటో తో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహా ముత్తారం, పలిమెల మండలాలను యాస్పిరేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయ, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రసంగ పాఠం తయారు చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. ఇందుకు గాను అన్ని శాఖల అధికారులు 5వ తేది వరకు ప్రగతి నివేదికలు



ఇవ్వాలని వారం రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని మంగళవారం వరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి/రేగొండ/ఆగస్టు - 8:(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం రేగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవల అమలు, పారిశుధ్య పరిస్థితులు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఔట్ పేషెంట్ విభాగాలు, ఇంటర్నల్ వార్డులు, మందుల నిల్వ స్టోర్ ను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య సేవలపై చాలా ఫోకస్ చేస్తుందని విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య శాలలు కీలక భూమిక వహించాలని అన్నారు. పారిశుధ్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజల్లో వైద్య సేవలపై నమ్మకం కలిగించేలా సేవలు అందించాలి అని తెలిపారు. వైద్య సిబ్బంది సేవలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతరం



రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదం..

◆ మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలి ◆ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నిజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 1, 2 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం



చేశారు. తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు..

# ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది

◆ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి





**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్) :** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (91) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

**శామీర్ పేట, ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్) :** శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ సోమవారం పురస్కరించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.





# వేతనాలు విడుదల చేయాలని వినతి



**ముత్తారం.ఆగష్టు.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఐదు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే వేతనాలు విడుదల చేయాలంటూ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఐదు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ భారమైందని, అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యను గుర్తించి వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఈటీ స్వప్న,కంప్యూటర్ ఆపరేటర్ కోటేశ్వర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ రాజకుమారి, నైట్ వాచ్ మెన్ మధు పాల్గొన్నారు.

# విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టండి

**- అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** వన మహోత్సవ కార్యక్రమంలో లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమంపై వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లలో స్థల లభ్యత ఆధారంగా వార్డు అధికారులకు నాటవల్సిన మొక్కల సంఖ్య లక్ష్యం విధించడం జరిగిందని అన్నారు. లక్ష్యం ప్రకారం ముందుగా గుంతలు తవ్వడం , మొక్కలు నాటడం , నిత్యం నీళు ళ్ళ పోయించడంపై దృష్టి సారించాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో స్థానికులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని అన్నారు. పశువుల నుండి రక్షించడానికి అవసరమున్న చోట ట్రీ గార్డులను ఏర్పాటు చేయించాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ అనుకూలత దృష్టిలో ఉంచుకొని ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటాలని అన్నారు. మెప్మా ఆర్ పి ల సహకారం తీసుకొని ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని అన్నారు . ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డి ఇ ఇ షాభాజ్, ఎ ఇ. తేజస్విని మి, మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ప్రియదర్శిని , శమంత , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు పాల్గొన్నారు.ం

# రెవెన్యూ ఉద్యోగి బదిలీపై వీడ్కోలు..

# తుంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి





**శామీర్ పేట, ఆగస్టు 04 (ది క్రైమ్ న్యూస్):** రెవెన్యూ అధికారి సాధారణ బదిలీ వీడ్కోలు, ప్రభుత్వ అధికారులు బదిలీ కావడం సాధారణమే మున్సిపల్ కి సంబంధించినంత వరకు మంచి సేవలు అందించిన ఘనతగా అభినందనలు తెలిపిన తూముకుంట మున్సిపల్ కమిషనర్ యం, ఆన్, ఆర్, జ్యోతి ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయ రెవిన్యూ అధికారీ అర్షద్ అహ్మద్, సాధారణ బదిలీ పై జల్ పల్లి మున్సిపాలిటీకి బదిలీపై వీడ్కోలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ జ్యోతి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని అంకిత భావంతో పని చేసి మనం చేసే పనుల్లో నిజాయితీ ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తే మనం ఎక్కడ ఉన్నా కూడా ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ ఆఫీసర్ తూంకుంటలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ది దారులను చాలా తక్కువ సమయంలో పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా వారి వద్దకే నేరుగా వెళ్ళి నూతన ఇంటి నెంబర్లను కేటాయించడం, వారికి అందజేయడంలో ముఖ్య పాత్ర పోషించాడని, జిల్లాలో అందరికంటే ముందే అత్యధికముగా డబల్ బెడ్ రూమ్ లబ్ధి దారులు ఇంటి నెంబర్లను కేటాయించిన ఘనత తూంకుంట మున్సిపాలిటీ కి దక్కిందని తెలిపారు, అనంతరం అర్షద్ అహ్మద్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించిన తనకు ఎంతగానో సహకరించిన కార్యాలయ అధికారులు, రెవెన్యూ విభాగం లోని వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆపరేటర్లు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ అద్భుత విజయం

స్పోర్ట్స్

## రసవత్తరంగా సాగిన మ్యాచ్? భారత్ 6 పరుగుల తేడాతో విన్ ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం



లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్?లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్?ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్?లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్?ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్ఇండియా అభిమానుల్లో గుబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది. భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు.

## క్రిస్ వోక్స్ గాయంవల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

### ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్

తొలి రోజు ఆటలోనే క్రిస్ వోక్స్ గాయపడటం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. వోక్స్ గాయపడినా జట్టు కోసం బ్యాటింగ్‌కు దిగడం గొప్ప విషయమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్‌కు చిరస్మరణీ వియాజయాన్నందించాడు. సిరాజ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఇంగ్లండ్ విజయం కోసం గాయంతో బ్యాటింగ్‌కు దిగిన క్రిస్ వోక్స్(0 నాటౌట్)తో కలిసి గస్ అట్కిన్సన్(17) పోరాడినా ఫలితం లేకపోయింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్.. ఆఖరి టెస్ట్‌కు దూరమవ్వడం నిరాశకు గురి చేసిందన్నాడు. 'మ్యాచ్ ఆడకుండా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం చాలా కష్టంగా ఉంటుంది. ఇది మరో అద్భుతమైన పోరాటం. ఈ మ్యాచ్ కూడా ఐదో రోజుల పాటు సాగింది. ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించాయి. సాయశక్తులా పోరాడాయి. ఈ మ్యాచ్‌లో మేం గెలవకపోవడం నిరాశకు గురిచేసింది. కానీ ఇంగ్లండ్ ప్రదర్శన పట్ల నేను గర్వపడుతున్నాను. ఈ సిరీస్ గెలవకపోవడం కూడా నిరాశకు గురి చేసింది.గాయంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగడం అద్భుతం. కండిషన్స్ డిమాండ్ చేస్తే బ్యాటింగ్ చేయాలనే ఆలోచనతో క్రిస్ వోక్స్ ఉన్నాడు. నిన్న మొత్తం గాయమైన చేతితో బ్యాటింగ్ ఎలా చేయాలని అతను ఆలోచించాడు. ఇరు జట్లలో విరిగిన చేతులు, కాళ్లతో ఆడిన ఆటగాళ్లు ఉన్నారు. ఇది వారి దేశం తరఫున ఆడటం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. గాయాలతో బ్యాటింగ్ చేయడం పట్ల నేను గర్వపడుతున్నాను. శుభ్‌మన్ గిల్ కూడా గర్వపడుతాడని అనుకుంటున్నా.భారత్, ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ఎప్పుడూ పెద్ద సిరీసే. మైదానంలో చాలా భావోద్వేగాలను చూస్తారు. అయితే మైదానంలో చోటు చేసుకున్న ఘటనలపై మేం ఏడుస్తూ కూర్చోం. భారత ఆటగాళ్లు కూడా అంతే. అదంతా ఆటలో భాగమే. మైదానం బయట మేమంతా స్నేహితులమే. ఈ సిరీస్‌లో ఆల్‌రౌండర్‌గా నా పాత్రను నిర్వర్తించడానికి నేను చాలా కష్టపడ్డాను. ఈ మ్యాచ్ ఆడలేకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసింది.రిహాబిలిటేషన్ తీసుకొని యాషెస్ సిరీస్‌కు సిద్ధమవ్వాలి.ఆట ఆరంభంలోనే ఓ బౌలర్ గాయపడితే ప్రణాళికలు మొత్తం మారిపోతాయి. రెండో ఇన్నింగ్స్‌లో మా బౌలర్లు చూపించిన పోరాటం అద్భుతం.



## సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

### మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు

4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. "నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. "కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం." అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. "నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, "అని అన్నాడు. ముందుగా, తన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు, బ్రూక్, జో రూట్‌తో కలిసి ఇంగ్లాండ్‌ను 301 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందుకే సిరాజ్ క్యాచ్ చాలా విలువైందిగా పేర్కొన్నారు. సింగిల్ డిజిట్‌కు అవుట్ కావాల్సిన బ్రూక్ తర్వాత సిరాజ్ క్యాచ్ డ్రాప్‌తో వేగవంతమైన సెంచీర చేశాడు. బ్రూక్ బ్యాటింగ్‌ను ప్రమాదకరమైనదిగా సిరాజ్ అభివర్ణించాడు కానీ మలుపు తిరుగుతుందనే నమ్మకంతో ఉన్నాడు: "బ్రూక్ %u%20 మోడ్‌లోకి వెళ్లాడు. మేము విజయం నుంచి దూరంగా వచ్చినట్టు అనిపించింది. కానీ నేను నన్ను నేను చెప్పుకుంటూనే ఉన్నాను, 'మనం ఇంకా దీన్ని గెలవగలం' అని అన్నాడు. సిరాజ్ అత్యధిక వికెట్-టేకర్‌గా 32 సగటుతో 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌ను ముగించాడు. జస్ప్రీత్ బుమ్రా పక్కన పెట్టడంతో, హైదరాబాద్ పేసర్ అత్యంత ముఖ్యమైన సమయంలో ముందుకు వచ్చి, సిరీస్‌లో భారతదేశ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు.



## సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే గెలిచాం

### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అతను జట్టులో ఉండటం తమ అదృష్టమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్‌కు చిరస్మరణీయ వియాజయాన్నందించాడు. సిరాజ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఈ సిరీస్‌లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన శుభ్‌మన్ గిల్.. భారత్ తరఫున ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. కెప్టెన్‌గా ఈ సిరీస్‌ను సమం చేసుకోవడం సంతోషంగా ఉందన్నాడు. 'ఈ సిరీస్ హోరాహోరీగా సాగింది. ప్రతీ మ్యాచ్‌లోనూ ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇది ఇరు జట్ల అత్యుత్తమ ప్రదర్శనను తెలియజేస్తోంది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో కెప్టెన్‌గా నా పని సులువైంది. బంతి రెండు వైపులా స్వింగ్ కావడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. ఈ ఉదయం మా బౌలర్ల స్పెల్ అద్భుతం. ఈ విజయంపై మేం చాలా నమ్మకంగా ఉన్నాం. ఇంగ్లండ్ బ్యాటర్లు నిన్న కూడా ఒత్తిడిలో కనిపించారు. ఒత్తిడిలో చాలా తప్పిదాలు జరుగుతాయి. నాలుగో రోజు ఆట ఆఖరి సెషన్‌లో వారు చేసిన 36 పరుగులను ఒత్తిడిలోనే చేశారు. సిరాజ్‌లాంటి బౌలర్‌ను ప్రతీ కెప్టెన్ కావాలనుకుంటాడు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను వేసిన ప్రతీ బంతి, ప్రతీ స్పెల్ తన సర్వస్వాన్ని ఇచ్చింది. ప్రతీ కెప్టెన్, ప్రతీ జట్టు అతనిలాంటి ఆటగాడిని కోరుకుంటుంది. అలాంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మా అదృష్టం. ఈ సిరీస్ సమం అవ్వడం సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ఆసాంతం ఇరు జట్లు అద్భుతంగా ఆడాయి. ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో చెప్పలేని రీతిలో ఈ సిరీస్ సాగింది. ఇరు జట్లు బ్రాండ్ ఆఫ్ క్రికెట్ ఆడాయి. ఈ సిరీస్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ముందే బ్యాటర్‌గా సత్తా చాటాలనుకున్నాను. దాని కోసం కొన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాను. అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఆ లక్ష్యాన్ని అందుకోవడం సంతోషంగా, సంతృప్తికరంగా ఉంది. బ్యాటర్‌గా రాణించేందుకు టెక్నికల్‌గా, మానసికంగా బలంగా ఉండటంపై ఫోకస్ పెట్టాను. మానసికంగా దృఢంగా ఉంటేనే.. రాణించగలుగుతారు. మా యంగ్ టీమ్ కాదు.. గన్ టీమ్'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో

### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు

వల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు.36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరఫున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు.

## ఇంగ్లండ్ తిక్క కుదిర్చిన భారత బౌలర్లు




ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇంగ్లండ్ తిక్క కుదిర్చారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను భారత్ గెలవడం ఇదే తొలిసారి. గతంలో భారత్ విదేశీ గడ్డపై 16 ఐదు టెస్ట్‌ల సిరీస్‌లను ఆడింది. వాటిలో చివరి టెస్ట్‌లో 6 సార్లు ఓడిపోయింది. చివరి టెస్ట్ మ్యాచ్ 10 సార్లు డ్రాగా ముగిసింది. ఇప్పుడు చివరకు భారత జట్టు విదేశాల్లో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను గెలుచుకోవడంలో విజయం సాధించింది. హ్యారీ బ్రూక్, జో రూట్ రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టుకు హీరోలుగా నిరూపించుకున్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సెంచరీలు సాధించారు. బ్రూక్ కేవలం 91 బంతుల్లోనే వేగంగా పరుగులు సాధించి సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో సహా 111 పరుగులు చేశాడు. రూట్ 110 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన బెన్ డకెట్ కూడా మంచి బ్యాటింగ్ ప్రదర్శించి 54 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఐదవ రోజు, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ లో రాణిచారు. 3 వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత క్రిస్ వోక్స్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చాడు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసింది. ఆ తర్వాత కరుణ్ నాయర్ హాఫ్ సెంచరీతో 57 పరుగులు సాధించాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ బాగా రాణించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్ ఆధారంగా 23 పరుగుల కీలకమైన ఆధిక్యాన్ని సంపాదించింది. ఆ తర్వాత జాక్ క్రౌలీ ఇంగ్లాండ్ తరపున అత్యధికంగా 64 పరుగులు చేశాడు. అదే సమయంలో భారత్ తరపున మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ బాగా ఆడారు. యశస్వి జైస్వాల్ 118 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. నైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాష్ దీప్ 66 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కూడా అర్ధ సెంచరీలు సాధించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు జట్టు స్కోరును 300 పరుగుల మైలురాయిని దాటించడంలో కీలక పాత్ర పోషించారు. జడేజా, సుందర్ 53-53 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు చేసింది. 23 పరుగుల ఆధిక్యంలో ఉన్న తర్వాత ఇంగ్లాండ్ 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# ఆరోగ్యానికి ఆరు ఆపిల్స్



రోజుకు ఓ ఆపిల్ పండు తింటే డాక్టర్ అవసరం రాదని అంటారు. హిమాలయ పర్వత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, కశ్మీర్ మనదేశంలో ఆపిల్ పంటకు ప్రసిద్ధి. ప్రస్తుతం ఎన్నో రకాల ఆపిల్ పండ్లు సాగవుతున్నాయి. వాటిలో ఆరు రకాలు బాగా ప్రాచుర్యంలో ఉన్నాయి. తియ్యగా, పుల్లగా ఉండే ఆపిల్ పండ్లు విటమిన్లు, ఫైబర్, ఇతర పోషకాలకు గనులు. పండుగానే కాకుండా సలాడ్లలో, డెజర్ట్‌గానూ వీటిని తినొచ్చు. సిమ్లా ఆపిల్.. ఆకట్టుకునే రంగుతో తియ్యగా, రసభరితంగా నోరూరించే సిమ్లా ఆపిల్ అంటే మనసు పారేసుకోని వారుండరు. హిమాచల్ ప్రదేశ్‌లోని హిమాలయ పర్వత సానువుల్లో సముద్ర మట్టానికి ఆరువేల అడుగుల ఎత్తులో ఈ చెట్లు పెరుగుతాయి. సిమ్లా ఆపిల్‌లో విటమిన్లు ముఖ్యంగా విటమిన్ సి, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అరుగుదలకు సహాయకారిగా ఉంటాయి. జలుబు, ఇన్ఫెక్షన్లతో పోరాటానికి తగినన్ని యాంటి ఆక్సిడెంట్లను శరీరానికి ఇస్తాయి. సిమ్లా ఆపిల్ ముక్కలను వాల్‌నట్స్‌తో మేళవించి, తేనె చల్లుకుని సలాడ్‌గా ఆరగిస్తే మంచిది. కశ్మీర్ ఆపిల్.. అందాల కశ్మీర్ లోయ ఈ రకం ఆపిల్స్‌కు ప్రసిద్ధి. తియ్యగా, రసభరితంగా ఉండే కశ్మీర్ ఆపిల్స్ ఇతర రకాలతో పోలిస్తే లేత ఎరుపు రంగులో ఉంటాయి. తక్కువ కొలెస్ట్రాల్ ఉంటుంది కాబట్టి, గుండె ఆరోగ్యానికి మంచివి. అంతేకాదు, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. చర్మం, వెంట్రుకలకు కూడా ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. యాలకులు, దాల్చినచెక్కను మేళవించి మన రుచికి తగినవిధంగా కశ్మీర్ యాపిల్‌తో పచ్చడి చేసుకోవచ్చు. రాయల్ గాలా ఆపిల్.. లేత ఎరుపు, ఎరుపు, గులాబీ రంగుల్లో ఉంటాయి. కరకరలాడుతూ నోట్లో రసాలూరిస్తూ తియ్యగా ఉంటాయి. ఇవి కశ్మీర్‌లో పండుతాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దీంతో రక్తపోటు (బీపీ) ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంటుంది. భోజనం తర్వాత డెజర్ట్‌తో రాయల్ గాలా ఆపిల్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో.

ఇండియన్ గ్రానీ ఆపిల్.. హిమాచల్ ప్రదేశ్, కశ్మీర్ రాష్ట్రాల్లో ఇవి పండుతాయి. ఆకుపచ్చ రంగులో కరకుగా రసభరితంగా ఉండే ఇండియన్ గ్రానీ ఆపిల్స్ రుచికి పుల్లగా ఉంటాయి. విటమిన్ సి, ఫైబర్, పొటాషియం, ఇతర విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. గుండెపోటు, పక్షవాతం ముప్పును తగ్గిస్తాయి. కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. అలా బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. గోల్డెన్ డెలిషస్ ఆపిల్.. కశ్మీర్‌లో పండిస్తారు. బంగారు పసుపు రంగులో రసభరితంగా, చాలా తియ్యగా ఉంటాయి. ఇవి శరీరంలో సూక్ష్మక్రిములకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇస్తాయి. జీవక్రియలకు తగిన శక్తిని ప్రసాదిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తాయి. శరీరంలో కలుషిత పదార్థాలను బయటికి (డిటాక్సిఫై) పంపిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలా శరీరానికి ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. గోల్డెన్ డెలిషస్ ఆపిల్ పై తింటే శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. కిన్నౌర్ ఆపిల్ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో కిన్నౌర్ జిల్లాలో పండుతాయి. హిమాలయా పర్వత సానువుల్లో దాదాపు 7 వేల అడుగుల ఎత్తులో రైతులు వీటిని సాగుచేస్తుంటారు. ముదురు ఎరుపు రంగులో నోరూరించే కిన్నౌర్ ఆపిల్స్ తింటే కరకరలాడుతాయి. విటమిన్ సి, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి అరుగుదలకు, రోగ నిరోధక శక్తి పెరగడానికి దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి, నోటి ఆరోగ్యానికి మేలుచేస్తాయి. కిన్నౌర్ ఆపిల్‌ను దోరగా కాల్చుకుని తింటూ చలికాలం సాయంత్రాల్లో ఆహ్లాదాన్ని అనుభూతి చెందవచ్చు.




## అవిసె గింజలతో ఎన్నో ప్రయోజనాలు- వీరు దూరంగా ఉండాల్సిందే.!!

ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు అవసరం. పోషకాలు అందించటంలో అవిసె గింజలు ఎంత గానో ఉపకరిస్తాయి. అవిసె గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కాగా, వీటిని తీసుకోవటంలో మాత్రం పరిమితి అవసరం. కొన్ని ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు వీటికి దూరంగా ఉంటేనే మంచిది. అయితే, అవిస గింజెలు ఎంత పరిమాణంలో తీసుకోవాలి..ఏ సమయంలో తీసుకోవాలనేది నిపుణులు సూచనలు చేస్తున్నారు. అవిస గింజలు అనేక రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఈ గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులో లేదా 20 గ్రాముల వరకు తినవచ్చు. ఈ విత్తనాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇలా ఈ గింజలను తింటే అనేక లాభాలను పొందవచ్చు. అవిసె గింజలలో ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ కూడా అధికంగానే ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రోజూ అవిసె గింజలను తింటుంటే ఎంతగానో ఫలితం లభిస్తుంది. అవిసె గింజల్లో లిగ్నన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అవిసె గింజలను అధికంగా తింటే మలబద్ధకం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు అవిసె గింజలను తినేముందు డాక్టర్‌ను సంప్రదించిన తరువాతనే వినియోగించాలి.



# ప్రొటీన్ లోపం సంకేతాలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్




ప్రొటీన్ అనేది శరీరానికి ఎంతో అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రొటీన్ లోపం సంకేతాలను శరీరం ఎప్పటికి అప్పుడు ఇస్తుంది. అప్రమత్తం కాకుంటే ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రొటీన్ లోపం బారిన పడకుండా పలు సూచనలు అందిస్తున్నారు. ప్రొటీన్ లోపం ఉన్నప్పుడు ముందుగా కండరాల బలహీనత మొదలవుతుంది. కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు. అదే విధంగా రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారు కావటంతో.. ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం, విపరీతంగా రాలిపోవడం లాంటి సమస్యలు వస్తాయి. ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది. వీటితో పాటుగా చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసుగా మారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి. ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణ జాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి. ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

# మార్కెట్

## ఆర్బీఐ ద్రవ్యసమీక్షపై ఆధారం!.. ఆర్థిక ఫలితాలు, ట్రంప్ సుంకాలూ కీలకమే

దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నది. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 863.18 పాయింట్లు లేదా 1.05 శాతం పతనమై 80,599.91 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 271.65 పాయింట్లు లేదా 1.09 శాతం క్షీణించి 24,565.35 దగ్గర నిలిచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను ఆయా కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఈ వారం మార్కెట్ కదలికలకు దిక్సూచి అంటున్నారు.



# చాలాకాలం తర్వాత స్వల్పంగా బలపడ్డ రూపాయి



అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ సోమవారం స్వల్పంగా బలపడింది. కొంతకాలంగా క్షీణిస్తూ వస్తున్న రూపాయికి ఇది కాస్త ఊరటగా చెప్పవచ్చు. ఇవాళ ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 87.36 రూపాయల వద్ద స్థిరపడింది. దాంతో ఈ ఏడాదిలో నమోదైన గరిష్ఠ పతనం నుంచి రూపాయి కాస్త కోలుకున్నట్లయ్యింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ సమయంలో ఒక డాలర్‌కు రూ.88.10 వరకు చెల్లించాల్సి వచ్చింది. దాంతో పోలిస్తే ఇవాల్టి 87.36 రూపాయలు కొంత సానుకూలమని చెప్పవచ్చు. అయితే ఈ మధ్యకాలంలో రూపాయి తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ 4.06 శాతం బలహీనపడగా.. గత నెల రోజుల్లోనే 1.77 శాతం పతనమైంది. ఈ ఏడాది జనవరి నుంచి చూసినప్పుడు డాలర్‌పై రూపాయి విలువ సుమారు 1.82 శాతం మేర నష్టపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన గణాంకాలు, రిజర్వ్ బ్యాంక్ చర్యలు, లేదా ప్రపంచ మార్కెట్లలోని సానుకూల సెంటిమెంట్ లాంటి కారణాలవల్ల రూపాయికి డిమాండ్ పెరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ పురోగతి తాత్కాలికమే కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ త్రైమాసికం చివరి నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ తిరిగి 87.52 రూపాయలకు చేరే అవకాశం ఉంది. రాబోయే 12 నెలల్లో కూడా రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన మెరుగుదల ఉంటేనే రూపాయి విలువ దీర్ఘకాలంలో నిలదొక్కుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.



## ఎస్బీఐ కార్డ్, ఫోన్‌పే కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు.. వీటిని ట్రై చేశారా?

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ అనుబంధ సంస్థ ఎస్బీఐ కార్డ్, ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చాయి. సెలెక్ట్ బ్లాక్, పర్పుల్ పేరిట రెండు వేరియంట్లలో ఇవి పరిచయమయ్యాయి. ఇవి రూపే, వీసా నెట్‌వర్క్‌లపై పనిచేస్తాయి. రూపే వెర్షన్‌ను యూపీఐకి లింక్ చేసుకోవచ్చు. ఫోన్‌పే ఈ-గిఫ్ట్ వోచర్లుగా సెలెక్ట్ బ్లాక్‌పై రూ.1,500, పర్పుల్‌పై రూ.500 అందుకోవచ్చు. అంతేగాక బ్లాక్ కార్డు వినియోగదారులు ఏటా చేసే ఖర్చులు రూ.5 లక్షలుగా ఉంటే రూ.5 వేల ట్రావెల్ వోచర్, పర్పుల్ కార్డుదారులు ఏటా ఖర్చు రూ.3 లక్షలుగా ఉంటే రూ.3 వేల ట్రావెల్ వోచర్ పొందవచ్చు. ఫోన్‌పే యాప్ ద్వారా ఈ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొనే వీలున్నది. బిల్లులనూ నేరుగా చెల్లించవచ్చు. కస్టమర్లకు ప్రతిరోజూ చేసే కిరాణా, ట్రావెల్ బుకింగ్స్, బీమా ప్రీమియంలు తదితర ఖర్చులపై రివార్డు పాయింట్లూ వస్తాయి. సెలెక్ట్ బ్లాక్ కార్డ్ ద్వారా ఫోన్‌పే యాప్‌పై కొనుగోలు లావాదేవీలు జరిపినప్పుడు 10 శాతం వరకు వాల్యూ బ్యాక్ ఆఫర్ అందుకోవచ్చు.

# మద్యం ఆదాయమే కాదు... ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

### గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.

### మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఆగస్ట్4 : మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం



సీఎం చంద్రబాబు సచివాలయంలో అబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ- డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం

### ఆగస్ట్ 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి

అమరావతి,ఆగస్ట్4 : సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు-, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు-వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. డిమాండుకు తగ్గట్టు-గా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

### సోషల్ మీడియా జర్నలిస్టులపై సిఎం అసహనం

హైదరాబాద్,ఆగస్ట్4 : సోషల్ మీడియా జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తప్పుపట్టారు. సోషల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సామజిక బాధ్యతతో పనిచేసే వారిని గౌరవించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను అనవానించడం సబబు కాదని సూచించారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటు-ందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. 'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదటినుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అని రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు.

# షూటింగ్‌లకు కొత్త వారికి కూడా అవకాశం

### తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం

హైదరాబాద్,ఆగస్ట్4 : తెలుగు ఫిలిం ఛాంబర్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి షూటింగ్ లకు కొత్త వారికి కూడా అవకాశం కల్పించాలని నిర్ణయించింది. సభ్యత్వం లేనివారిని కూడా షూటింగ్ లకు తీసుకోవాలని ఫలిం ఛాంబర్ భేటీలో నిర్ణయించారు. కార్మికుల జీతాల పెంపును వ్యతిరేకిస్తున్నట్లు- సోమవారం ప్రకటన విడుదల చేసింది. వేతనాలు పెంచాలని గత కొంత కాలంగా కార్మికులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. వేతనాల పెంపుపై ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాకు దిగారు. షూటింగ్ లను నిలిపివేసి ఆందోళన చేపట్టారు. జీతాలు పెంచే వరకు విధులకు హాజరయ్యేది లేదని తేల్చిచెప్పారు. కార్మికుల డిమాండ్లపై ఫిలిం ఛాంబర్ సభ్యులు భేటీ అయ్యారు. కార్మిక సంఘాలు కోరుతున్నట్లు- 30 శాతం జీతాల పెంపు సాధ్యం కాదని ప్రకటన విడుదల చేసింది. తెలుగు సినీ పరిశ్రమ ఇబ్బందుల్లో ఉందని.. ఈ పరిస్థితుల్లో జీతాలు పెంచాలనడం సరికాదని ప్రకటనలో పేర్కొంది. సామరస్య పూర్వకంగా చర్చలు జరుపుతున్న సమయంలో ఆందోళనలు నిర్వహించడం సమంజసం కాదని తెలిపింది. కార్మికుల వేతనాల పెంపుతో చిన్న నిర్మాతలు ఇబ్బందులకు గురవుతారని.. వారు ఆర్థిక భారాన్ని భరించలేరని.. వేతనాల పెంపును నిర్మాతలందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించినట్లు- ప్రకటనలో పేర్కొంది. కనీస వేతన చట్టం ప్రకారం ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని తెలిపింది. హైదరాబాద్ లో లివింగ్ కాస్ట్ ఇతర నగరాలతో పోల్చితే తక్కువే ఉందని.. ఇతర సినీ పరిశ్రమలు ఇస్తున్నదాని కంటే ఇక్కడ ఎక్కువ వేతనాలు ఇస్తున్నట్లు- ఫిలిం ఛాంబర్ తెలిపింది. ఈ క్రమంలో ఫిలిం ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు- ప్రకటించింది. ఇక నుంచి యూనియన్ లో సభ్యత్వం లేని కార్మికులకు సైతం అవకాశం కల్పించాలని సభ్యులు నిర్ణయించారు. సినీ పరిశ్రమలో పనిచేసేందుకు ఎంతో మంది కార్మికులు సిద్ధంగా ఉన్నప్పటికీ.. యూనియన్ లలో సభ్యత్వం కోసం లక్షల్లో డిమాండ్ చేస్తూ కొత్త వాళ్లను రానివ్వటం లేదని.. ఇది ఎంతో మంది కార్మికుల పొట్టకొట్టడమే అవుతుందని టీ-ఎఫ్ సీసీ పేర్కొంది. అందుకోసం ఇక నుంచి కొత్త వారికి కూడా అవకాశాలు కల్పించాలని నిర్ణయించుకున్నట్లు- ప్రకటనలో పేర్కొంది.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్

### చిత్తూరు జిల్లాలో ఏనుగులను తరిమి కొట్టిన కుంకీ

### అటవీ అధికారులను అభినందించిన పవన్ కళ్యాణ్

చిత్తూరు,ఆగస్ట్4 : కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా అని అన్నారు. పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి.. తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు- అటవీ శాఖ అధికారులు తెలిపారు. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఆ ఆపరేషన్ లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్ లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు- అటవీ అధికారులు తెలియజేశారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని తెలిపారు.

# పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

### 15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్

### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి,ఆగస్ట్4 : 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ - క్లినికల్ కోర్సులో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజియాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్యాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ- 2028-29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు- వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే 50శాతం పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు-, 9 నాన్ -క్లినికల్ విభాగాల్లో 30???రిజర్వేషన్ మేరకు 118 సీట్లు- ప్రభుత్వ వైద్యులకు అందుబాటు-లో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకుకేటాయించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.



# ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లోనో అడ్మిషన్ బోర్డు

### విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం

కర్నూలు,ఆగస్ట్4 : కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# రాజకీయాల్లో లోపించిన విలువలు

### గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి


### తజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్4 : ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్‌కి కూడా వచ్చాయని ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్‌కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతు న్నారన్నారు. ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

# వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన

### సచివాలయాలు పరిధిలో నేడు ర్యాలీలు :కలెక్టర్


ఏలూరు,ఆగస్ట్4 : వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు ప్రతీ నెల 5వ తేదీన జిల్లాలోని అన్ని సచివాలయాలు పరిధిలో ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ నుండి వాట్సాప్ గవర్నెన్స్, పీ4, హర్ ఘర్ తిరంగా, తదితర కార్యక్రమాలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, 9552300009 ఫోన్ నెంబర్ ద్వారా 570 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ ను ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలలో గ్రామస్థాయిలో విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు-, ఏఎన్ఎంలుతదితర శాఖల ప్రభుత్వ సిబ్బంది పాల్గొనాలని, అలాగే కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలన్నారు. హర్ ఘర్ తరంగ్ కార్యక్రమంపై ప్రభుత్వం నిర్దేశిరచిన ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు., బంగారు కుటుంబాల దత్తత పై ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత పారిశ్రామికవేత్తల, ఎన్ ఆర్ ఐ లు, ఇలా అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకునే మార్గదర్శుల జాబితాను సిద్ధంచేసి బంగారుకుటు-ంబాలకు అనుసంధానం చేయాలన్నారు. బంగారు కుటు-ంబాల దత్తత స్వచందమేనని, మార్గదర్శుల అభీష్టమే తుది నిర్ణయమని కలెక్టర్ చెప్పారు. ఆగష్టు, 15వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చేసిన ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు




# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృత్రిక్ రోషన్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అడ్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్‌లు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.



# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమా  లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా..  ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు- అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.








# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న  విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం.ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.






## సైయారా విజయం అద్భుతం: మోహిత్ సూరి

ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్‌తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్ల వయస్సులో మొదటిసారి సెట్‌లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్‌లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావ రణంలో నేను నాకు నచ్చినట్లు-ఉండగలను. సామాజిక కార్యక్రమాల్లో, ఈవెంట్‌లలో నేను మాములుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్‌లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్‌లోనే స్నేహితులను దక్కించుకున్నాను అని మోహిత్ సూరి తెలిపారు.




# టాలివుడ్ కార్మిక సంఘాల సమ్మె

## ఉస్తాద్ భగత్‌సంగ్ షూటింగ్‌కు అంతరాయం

టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక-టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు,  మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని  పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com